ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక
సూర్య



♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

ఆదివారం 10
మార్చి 2024 , పేజీలు 7

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

● సిఐ కె శశిధర్ రెడ్డి



**మందమర్రి టౌన్, మార్చి 9, సూర్య మేజర్ న్యూస్.** మత్తు పదార్థాల బారిన పడి ఎంతో మంది జీవితాలు దుర్భరం అయ్యాయని, బంగారు జీవితాన్ని చేజేతులా నాశనం చేసుకోవద్దని, చెడు మార్గాలకు, మత్తు పదార్థాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు వారి నడవడికపై ప్రత్యేక దృష్టి సారించాలని మందమర్రి సర్కిల్ సీఐ కే శశిధర్ రెడ్డి సూచించారు. శనివారం పట్టణ పోలీస్ స్టేషన్లో మాదకద్రవ్యాల నివారణపై నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకం సరదాగా అలవాటై వ్యసనంగా మారే ప్రమాదం ఉందని, వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. సర్కిల్ పరిధిలో మత్తు పదార్థాల నిలువరించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అక్రమంగా మత్తు పదార్థాలను ఎవరైనా వినియోగించిన, అమ్మిన, సరఫరా చేసిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. యువకుల తల్లిదండ్రులు సైతం యువకులపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, మత్తు పదార్థాలకు వారు దూరంగా ఉండేలా చేసి, వారి బంగారు భవిష్యత్తులకు బాటలు వేయాలని, దీనిని తరిమి కొట్టాల్సిన బాధ్యత యువత విద్యార్థులు తల్లిదండ్రులపై ఉందని పేర్కొన్నారు. ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అంతర్జాలంలో సైబర్ మోసాలకు గురికాకుండా శ్రద్ధ వహించాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ శివనీతి రాజశేఖర్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పండుగ పూట ఇంటిలో దొంగల చోరీ



**కడెం,మార్చి 9, సూర్య మేజర్ న్యూస్ :** శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని లింగాపూర్ గ్రామంలో ఓ వైపు ఉత్సవాలు జరుగుతుంటే మరో వైపు దొంగలు వారి పనిని వారి కానిచ్చారు. కడెం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కడం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన చేపూరి నవ్య భర్త రమేష్ శుక్రవారం రాత్రి 12 గంటల వరకు శివరాత్రి సందర్భంగా జాగారం చేసి,వారి ఇల్లుపక్కనే వున్న అత్తమ్మ గదిలోకి కి వెళ్లి పడుకొని,తిరిగి ఉదయం 6:30 గంటలకు వెళ్ళగా బెడ్ రూమ్ తాళం తీసి బీరువా తాళం పగులగొట్టి బీరువాలో ఉన్న 4 తులాల బంగారం అభరణాలు గుర్తు తెలియని దొంగలు దొంగిలించరాని చెపూరి నవ్య పిర్యాదు చేసిందని అని అన్నారు. ఈ మేరకు కడెం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కడెం ఎస్సై యం.కృష్ణ సాగర్ రెడ్డి తెలిపారు.

# అదేవరకోట ఆలయంలో ఘనంగా పల్లకి ఊరేగింపు

**నిర్మల్ మార్చి 9, సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ పట్టణంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ( దేవరకోట) ఆలయంలో శనివారం స్వామివారి పల్లకి ఊరేగింపును ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్య పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో అలయ ఛైర్మన్ ఆమెడ శ్రీధర్, ధర్మకర్తలు అయ్యన్న గారి శ్రీనివాస్, రాజేశ్వర్ తదితరులున్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణి

**ముధోల్:09మార్చ్,సూర్య, మేజర్ న్యూస్** నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ఆధ్వర్యంలో శనివారం కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణి చేశారు.మండలంలోని ఆయా గ్రామాల వారీగా మొత్తం 82 చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణలక్ష్మి నిరుపేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. మహిళల అభివృద్ధికి కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాష్ట్రాలకు తోడుగా నిలుస్తోందని గుర్తుచేశారు. బీజేపీ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విఠల్, ఆర్ఐ నారాయణ, రెవిన్యూ సిబ్బంది, ఎంపీపీ అయేషా అఫ్రోజ్ ఖాన్,ఎంపీటీసీ దేవోజీ భూమేష్,బీజేపీ మండల అధ్యక్షులు కోరి పోతన్న, బాసర జడ్పీటీసీ సంఫ్లీ రమేష్, సీనియర్ నాయకులు మోహన్ రెడ్డి,మండల ఇంచార్జి తాటివార్ రమేష్,బీజేపీ కిసాన్ అధ్యక్షులు ముత్యం రెడ్డి,నాయకులు రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రిని పరామర్శించిన బోధన్ ఎమ్మెల్యే

**నిర్మల్ మార్చి 9, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సోదరుడు అయిన హనుమంత్ రెడ్డి ఇటీవల మరణించడంతో బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి, సునీల్ రెడ్డి మాజీమంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, కుటుంబ సభ్యులను పరామర్శించటం జరిగింది. ఈ కార్యక్రమంలో జి ఈశ్వర్ మున్సిపల్ ఛైర్మన్, వెంకట్ రాంరెడ్డి జెడ్.ఆర్.ఎస్.ఎస్ . నిర్మల్ టౌన్ మార్గొండ రాము ,టౌన్ ప్రెసిడెంట్ , దర్మాజి రాజేందర్ ఎఫ్.ఎస్.సి.ఎస్. ఛైర్మన్, శ్రీధర్ కౌన్సిలర్, మ్.జీవన్ రెడ్డి జెడ్. పి. టి.సి. పాకాల రామచందర్ పాల్గొన్నారు. సలీమ్ కౌన్సిలర్, అన్వర్ కౌన్సిలర్ తదితరులు ఉన్నారు.



# శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో ముధోల్ మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**కుంటాల,మార్చ్ 09,సూర్య మేజర్ న్యూస్** కుంటాల మండలం సూర్యాపూర్ గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి.విఠల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ వేద పండితులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ వెంకటేష్,కుంటాల మండల పార్టీ కన్వీనర్ దత్తు,ఓలా మాజీ సర్పంచ్ పాషా,ఆలయ కమిటీ సభ్యులు అనిల్,విడిసి సభ్యులు,పార్టీ నాయకులు,తదితరులు పాల్గొని కుస్తీ పోటీలను తిలకించడం జరిగింది.



# క్యూరింగ్ లేక బీటలు వారుతున్న సిసిరోడ్లు

**- పట్టించుకోని సంబంధిత ఇంజనీరింగ్ విభాగం**
**- గ్రామల్లో ప్రత్యేక అధికారుల కరువు**

**ఇంద్రవెల్లి,మార్చి09, సూర్య మేజర్ న్యూస్**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాల అభివృద్ధి దిశగా ముందు అడుగులు వేస్తూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనుల కోసం వేలకోట్ల రూపాయలు వెచిస్తున్నాయి.కానీ ఇంద్రవెల్లి మండలంలోని పలు గ్రామాల్లో సీసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణ పనులకు కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. పనులకు సంబంధించిన ఇంజనీరింగ్ విభాగం అధికారులు నిర్మాణ పనుల నాణ్యత ప్రమాణాలు



పరిశీ లించకపోవడంతోనే సదురు కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా నాసిరకంగా నిర్మాణ పనులు చేస్తున్నారన్న ఆరోపణలు గ్రామస్థులలో వెల్లువెత్తున్నాయి.నిర్మాణ పనులకు నాసిరకమైన (మెట్రియల్) ( వాటర్ )క్యూరింగ్ చేయకపోవడంతో రోడ్లలో బీటలు ఏర్పడి భవిష్యత్లో రోడ్లు త్వరలోనే దెబ్బతినే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. సంబందించిన ఇంజనీరింగ్ విభాగం అవినీతి అడ్డగా మారిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**గ్రామాల్లో ప్రత్యేక అధికారుల కరువు**

ఇటీవల గ్రామ సర్పంచుల పదవీకాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం కొందరు ప్రభుత్వ అధికారులను గ్రామపంచాయతీ (ఇంఛార్జి లుగా) ప్రత్యేక అధికారులను కేటాయించిన విషయం విధితమే.కానీ గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ కరువైందని,గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై కనీసం అటూ వైపు కన్నెత్తి చూడటం లేదని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. ఎటికైనా ప్రత్యేక అధికారులు గ్రామాలలో పర్యవేక్షించి అభివృద్ధి పనులకు నాణ్యత ప్రమాణాలు పాటించేలా చార్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# డాక్టర్ విధుల డుమ్మా పై ఆగ్రహించిన ఎమ్మెల్యే






**ఇంద్రవెల్లి,మార్చి09, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని పిట్ట బొంగరం ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిని ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మా బోజ్జు పటేల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు పలు రికార్డులను పరిశీలించారు. ఆస్పత్రి ప్రధాన వైద్య అధికారి వారానికి ఒక్కసారి వచ్చి సంతకం పెట్టి వెళ్లిపోతారని ఆయనతో పాటు మిగితా డాక్టర్లు కూడా విధులకు సరిగా హాజరు కావడం లేదని గ్రామస్తులు ఎమ్మెల్యే కు ఫిర్యాదు చేయడంతో ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ నేపథ్యంలో ఆస్పత్రి ప్రధాన వైద్య అధికారి విధులకు డుమ్మా కొట్టడంతో ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు ఈ విషయాన్ని డిఎంహెచ్వో దృష్టికి తీసుకెళ్లి డాక్టర్ పై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. డాక్టర్లు తమ విధులకు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముకడే ఉత్తం, పట్టణ అధ్యక్షుడు జహీర్, కాంగ్రెస్ నాయకులు సొమరే నాగోరవ్,తుమ్రం దన్ను, మడవి శేష్టరయన్, చహకటి మాణిక్ రావ్ తదితరులు వున్నారు.

## శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

**తలమడుగు,మార్చి09, సూర్య మేజర్ న్యూస్**

తలమడుగు మండల కేంద్రంలో గల శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం మహాశివరాత్రి వేడుకలను పురస్కరించుకొని జాగరణ మహోత్సవం , భజన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ ఏడది కూడా వైభవంగా శివరాత్రి వేడుకలను స్థానిక రాజరాజేశ్వర స్వామి భక్తులు తలమడుగు గ్రామస్తులు శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో భక్తులు జాగరణ చేసి ఆ రోజు ఉపవాసంతో ఉండి ఉదయం అక్కడే అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఉపవాసాన్ని విడిచారు. ఈ కార్యక్రమంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.





# అన్ని వర్గాల అభివృద్ధి కృషి

**- కమ్యూనిటీ హాల్‌కు భూమి పూజ చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు**



**సిరికొండ,మార్చి09, సూర్య మేజర్ న్యూస్**

ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాల అభివృద్ధి కృషి చేస్తామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జ అన్నారు మండలంలోని పోచంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ముత్యాంపేట్ గ్రామంలో కమ్యూనిటీ హాల్ పనులను శనివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. అభివృద్ధి సంక్షేమ పథకాలను పేదలకు అందించడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెందుర్ అమృత్ రావు, మాజీ సర్పంచ్ కుమరం రఘురాం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఇమామ్, కోట్నాక్ పాండు, రీమ్మ సార్మేడి అమృత్ రావ్, మాధవ్ పటేల్ పోచంపల్లి మాజీ సర్పంచ్ లచ్చు, ఉపసర్పంచ్ భీంరావ్, గ్రామ పటేల్ జైవంతరావ్, మారుతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొండాపూర్ పురాతన శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు



**సిరికొండ మార్చి 9 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండలంలోని కొండాపూర్ గ్రామ శివారులో శనివారం పురాతన శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జ ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా అన్ని విధాలుగా అభివృద్ధికి కృషి చేసే బాధ్యత నాదని, తాగునీటి సౌకర్యాలు, రోడ్డు ,కాంపౌండ్స్ భక్తులకు ఇబ్బంది లేకుండా అభివృద్ధి చేసే బాధ్యత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెందుర్ అమృత్ రావు, మాజీ సర్పంచ్ రఘురాం, కోట్నాక్ పాండు, సిరికొండ మండల అధ్యక్షుడు షేక్ ఇమామ్ మాధవ్ పటేల్, అశోక్, మానిక్ రావ్, సంబజీ పటేల్, సునిల్ పటేల్, కుమరం యాదవ్ రావ్, బండు బాలాజీ, నింజా గూడ గ్రామ పటేల్ గ్రామ పెద్దలు యూత్ యువకులు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అదేవిధంగా అన్నదాన కార్యక్రమం పాల్గొన్న ఎమ్మెల్యే సందర్బంగా శాలువాతో సన్మానం చేశారు.



# ఝురిలో ఓం నమశ్శివాయ నాదం

**- అతి పురాతనమైన శివాలయంలో శివుడిని దర్శించుకోవడానికి వచ్చిన శివపార్వతుల భక్తులు**

**- లింగాకారంలో శివుడు పైన నాగదేవత విగ్రహంతో సెల్ఫీ పాయింట్ భక్తులకు ఆకర్షణీయంగా నిలిచింది**

**తలమడుగు,మార్చి09,సూర్య మేజర్ న్యూస్**

తలమడుగు మండలంలోని ఝురి గ్రామంలో అతి పురాతనమైన శివాలయంలో ప్రతి శివరాత్రి పండగ పురస్కరించుకొని ఆలయంలో జాతర వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. ఈ ఏడది



కూడా ఆలయ కమిటీ సభ్యులు అంగరంగ వైభవంగా వేడుకలను నిర్వహించారు. శివపార్వతుల కళ్యాణం తిలకించడానికి వేల ఈ సంఖ్యలో భక్తుల తరలివచ్చారు. ఆ పల్లకిని గ్రామ పురవీధులలో శోభాయాత్ర చేస్తూ భక్తులకు శివపార్వతులు దర్శనమిచ్చారు. ఈ ఆలయంలో గల శివుని దర్శించుకోవడానికి గ్రామస్తులే కాకుండా అదిలాబాద్ జిల్లా నుంచి మరియు పక్కనే ఉన్న మహారాష్ట్ర నుంచి



కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని వారి కోరికలను నెరవేరలని ముక్కోటి ఈశ్వరుని కోరుకున్నారు. ఇక్కడ ఆలయ కమిటీ వారు ప్రతిసారి ఆలయంలో రకరకాల డెకరేషన్లు నిర్వహించి వచ్చే భక్తులను కనువిందుపరిచేలా చేస్తారు ఈ ఆడది కూడా సెల్ఫీ పాయింట్ పెట్టడం ఓ ఆకర్షణీయంగా నిలిచింది. శివలింగాకారంలో శివుడు పైన నాగమ్మ అమ్మ ఉన్న విగ్రహాన్ని ప్రతిష్టించి ఇక్కడే సెల్ఫీ పాయింట్ ను ఏర్పాటు చేశారు ఇక్కడికి వచ్చిన భక్తులందరూ సెల్ఫీ లు దిగుతూ వాళ్ళ ఆనందాన్ని భక్తిని సోషల్ మీడియాలో పంచుకుంటున్నారు. ఈ జాతర సందర్భంగా గ్రామంలో భజన పోటీలు మరియు కబడ్డీ క్రికెట్ పోటీలు నిర్వహించారు ఇందులో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ ఆలయాన్ని దర్శించుకోవడానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న అధికారులు ప్రజాప్రతినిధులు కూడా హాజరై శివున్ని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులు కంది నారాయణ, ఉపాధ్యక్షురాలు దివ్య మాధవ్, మాజీ సర్పంచ్ రఘు లు ఆలయ కమిటీ సభ్యులు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారు.

## కుటుంబసభ్యులకు పరామర్శించిన అదిలాబాద్ నియోజకవర్గం ఎంపీ అభ్యర్థి ఆత్రం భాస్కర్

**సిరికొండ,మార్చి 09, సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండలంలోని పోచంపల్లి గ్రామానికి చెందిన మడావి జంగు టిచర్ అమ్మ మడావి లక్ష్మి బాయి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న అదిలాబాద్ జిల్లా నియోజకవర్గం ఎంపీ అభ్యర్థి ఆత్రం భాస్కర్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిదంగా



గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎంపీ ఎన్నికల్లో అదిలాబాద్ జిల్లా నియోజకవర్గం పార్లమెంటు ఎంపి అభ్యర్థి తాను పోటీ చేయబోతున్నానని గ్రామస్తులతో ఎన్నికల్లో సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ దేవరీ మహాజన్ కొట్నాక్ పాండు, కుమరం రఘురాం, లచ్చు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కుచులాపూర్‌లో ఘనంగా పూలాజీబాబా 28వ వార్షికోత్సవం

**తలమడుగు,మార్చి 09, సూర్య మేజర్ న్యూస్**

ధ్యానంతో మానసిక ఒత్తిళ్ళని తొలగించవచ్చని సూలాజీ బాబా సంస్థాన్ అధ్యక్షులు పెంట రవీందర్ అన్నారు.తలమడుగు మండలంలోని కుచులాపూర్ గ్రామంలో పులాజీ బాబా 28వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని బాబా భక్తులు అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో వేడుకను జరుపుకున్నారు.అంతరం జండా ఆవిష్కరణ చేసి భక్తులు ధ్యానం చేస్తూ చివర వచ్చిన భక్తులకు



అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పులాజీ బాబా గ్రామ కమిటీ సంస్థాన్ అధ్యక్షులు పెంట రవీందర్ మాట్లాడుతూ అందరూ బాబా అడుగుజాడల్లో నడుస్తూ బాబా మార్గంలో ప్రయాణించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు విజయ్, వమన్,రాములు, గంగాధర్, సప్నిల్, రమేష్, లక్ష్మి బాయి, సునీత, విజయ, బాబా భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నస్పూర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా -ఎమ్మెల్యే ప్రేం సాగర్ రావు

**నస్పూర్, మర్చి 09, సూర్య మేజర్ న్యూస్:**



నస్పూర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే ప్రేం సాగర్ రావు అన్నారు. శనివారం నస్పూర్ మున్సిపాలిటీ లోని 16వ వార్డు శ్రీరాంపూర్ హిమ్మత్ నగర్, 15వ వార్డు సంఘం మల్లయ్య పల్లి లో రూ. 4.3 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా అయన వ వా ట్ల్లా డ్ ం త్ గా మంచిర్యాలకు దీటుగా నస్పూర్ మున్సిపాలిటీకి తీర్చిదిద్దుతానని అన్నారు. వేసవికాలంలో తాగునీటికి ఇబ్బంది లేకుండా, నీటి ఎద్దడి లేకుండా చూస్తానని తెలిపారు. మున్సిపాలిటీలో సింగరేణి ప్రాంతంలో ఇండ్ల పట్టాలు రాని వారికి ఇళ్ల పట్టాలు ఇప్పించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుర్మిళ్ల వేణు, వైస్ చైర్మన్ గెల్లు రజిత, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



## టియుటిఎఫ్ పెంచికల్పెట్ మండల శాఖ కార్యవర్గం ఎన్నిక

**పెంచికల్పేట్ ,మార్చి 09, సూర్య మేజర్ న్యూస్**

పెంచికల్పేట్ మండలంలో శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి సమావేశంలో జిల్లా అధ్యక్షులు శాంతి కమ్మర్గం




మాట్లాడుతూ ఈ సందర్భంగా డీఎస్సీ ద్వారా ఖాళీలు నిండడానికి ముందు జీవో 317 ద్వారా నియమితులైన మన జిల్లాలో ఉన్న వేరే జిల్లాల వారిని స్థానికత ఆధారంగా వారి సొంత జిల్లాలకు పంపే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. వేసవి సెలవులలో ఆగిపోయిన పదోన్నతులు, బదిలీలు వెంటనే చేపట్టవలనని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా మండల ,జిల్లాలోని వివిధ సమస్యలపై కార్యవర్గంలో చర్చించడం జరిగిందన్నారు. అనంతరం పెంచికల్పెట్ మండల శాఖ నూతన కార్యవర్గామును ఎన్నుకోవడం జరిగిందన్నారు. పెంచికల్పెట్ టియుటిఎఫ్ మండల శాఖ గౌరవ అధ్యక్షులుగా శ్రీధర్ ,అధ్యక్షులుగా అశోక్ చందర్,,సహాధ్యక్షులు తిరుమల్ గౌడ్, సుజాత,ప్రధాన కార్యదర్శిగా అప్పాజీ గణేష్,సంయుక్త కార్యదర్శిగా శాంతి స్వరూప్, అర్షియ సుల్తానా,కోశాధికారిగా లక్ష్మీనారాయణ,కార్యదర్శులుగా శేఖర్, శ్రీకాంత్, విజయకుమార్, అరుణ,ఎన్నికైనట్లు ఎన్నికల అధికారిగా శాంతికుమర్,ఎన్నికల పరిశీలకులుగా జిల్లా సహాధ్యక్షులు భానుప్రకాష్, వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

## రిమ్స్‌లో చికిత్స పొందుతున్న వృద్దుడు అదృశ్యం

**బజార్ హత్నూర్ ,మార్చి 09,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని మోర్కండి గ్రామ పంచాయితిలోని ఇంద్రనగర్ గ్రామానికి చెందిన టేకం కిషాన్ తండ్రి దేవ ఈనెల రెండవ తేదీన కుటుంబ సభ్యులు అతడిని ఆదిలాబాద్‌లోగల రిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు.వైద్యం నడుస్తున్న క్రమంలో కుటుంబసభ్యులు నిద్రలో ఉండగా మంగళవారం లేచి చూసేసరికి పడపై లేకపోవడంతో కుటుంబ సభ్యులు పలుచోట్ల గాలించారు.అయిన ఫలితం లేకపోవడంతో బుధవారం పోలీసులకు పిర్యాదు చేశారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. గత నాలుగు రోజులుగా గాలిస్తున్న ఆచూకీ లభించలేదు. ఈ ఫోటోలో ఉన్న వ్యక్తి ఎవరికైనా కనబడితే ఈ నెంబరు కు 63054 26905. ఫోన్ చేసి తెలుపగలరని కోరారు.



# డాక్టర్లు, ఏఎన్ఎం, ఆశ వర్కర్ల సేవలు మరువలేనివి

**- ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా కార్యదర్శి రేగుంట చంద్రకళ**

**నస్పూర్, మార్చి 09, సూర్య మేజర్ న్యూస్:**

డాక్టర్లు, ఏఎన్ఎం, ఆశ వర్కర్ల సేవలు మరువలేనివని భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) జిల్లా కార్యదర్శి రేగుంట చంద్రకళ అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా నస్పూర్ మునిసిపాలిటీలో పనిచేస్తున్న డాక్టర్లు, ఏఎన్ఎం, ఆశ వర్కర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరోనా సమయంలో డాక్టర్లు, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రజల ప్రాణాలు కాపాడడం జరిగిందన్నారు. నిత్యం ప్రజలతో ఉంటూ వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకుంటూ వైద్యాన్ని అందిస్తున్న వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ నస్పూర్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఉమా, విజయ, లక్ష్మి, జ్యోతి, మంజు , భాగ్య, లత సృజన, పద్మ, స్వప్న, శైలజ, నాగరాణి పాల్గొన్నారు.



## అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

**- జడ్పిటిసి రాజేశ్వర్ రెడ్డి**



**సారంగాపూర్ మార్చి 9 సూర్య మేజర్ న్యూస్**

అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమౌతుందని ఎంపీపీ ఆడే సవిత బాయి,జడ్పీటీసీ రాజేశ్వర్ రెడ్డిలు అన్నారు. శనివారం మండలంలోని పెండల్దారి ల్ 12 లక్షల నిధులతో సీసీ రోడ్డు, మురికి కాలువలు, జామ్ గ్రామంలో రూ.15 లక్షలతో సీసీ రోడ్డు, బోరింగ్ తండాలో రూ.10 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసి పనులను ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో మండలాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దశత రాజేశ్వర్, మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ భోలోజి నర్సయ్య, నాయకులు కొత్తపెల్లి విలాస్ రావు, ఓలత్రి నారాయణరెడ్డి, ఓలత్రి రాజా రెడ్డి, భూమన్న,ప్రకాష్, తదిరులు పాల్గొన్నారు,

## రామాలయంలో శివపార్వతుల కళ్యాణం.. కమనీయం

**రామకృష్ణాపూర్, మార్చి 08, సూర్య మేజర్ న్యూస్.**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ కోదండ రామాలయం ప్రాంగణంలో ఉన్న శివాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని



పురస్కరించుకోని ఉదయం బిల్వార్చన, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, పంచామృతాభిషేకాలు, లింగోద్భవకాలంలో అభిషేకాల ప్రత్యేక పూజలను నిర్వహించారు. సాయంత్రం శివపార్వతుల కళ్యాణాన్ని ఆలయ ప్రధాన అర్చకులు అంబా ప్రసాద్ నేతృత్వంలో అత్యంత వైభవంగా కనుల పండుగగా ఘనంగా నిర్వహించారు. చిన్నారులు చేసిన సాహిత్య నృత్యాలు, సాంస్కృత కార్యక్రమాలు భక్తులకు ప్రత్యేకంగా అలరించాయి. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివార్లను దర్శించుకోని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. భక్తుల జాగరణ కోసం సింగరేణి కమ్యూనికేషన్ సెల్ ఏర్పాటుచేసిన భక్తి భజన పాటలను ఆలాపించడంతో రామాలయం ప్రాంగణమంతా శివనామస్మరణతో మారు మోగిపోయింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు చిలుముల కొమరయ్య, ప్రచార కార్యదర్శులు దండు సదానందం, కుమ్మం సురేందర్ ఉపాధ్యక్షుడు గుజ్జ కిరణ్ కుమార్, కోశాధికారి కంది మహేందర్ బాబు, సహాయ కార్యదర్శి జాడి సతీష్, కార్యవర్గ సభ్యుడు బూతగడ్డ రమేష్, స్థానిక కౌన్సిలర్ జాడి శ్రీనివాస్, సరస్వతి దేవాలయం ఫౌండర్ కటుకూరి వెంకటేష్, బిఆర్ఎస్ పట్టణ ఇంచార్జ్ గాండ్ల సమ్మయ్య, మందమర్రి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపతి రాజయ్య తదితరులు పాల్గొన్నారు



## కౌన్సిలర్ దంపతులను పరామర్శించిన భారాస రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ గౌడ్



**సారంగాపూర్ మార్చ్ 9 సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలోని మంజులాపూర్ పురపాలక సంఘం కౌన్సిలర్ దర్శనం నరసవ్వ ,సాయన్న మాజీ సర్పంచ్ దంపతులను శనివారం భారాస రాష్ట్ర కార్యదర్శి వి. సత్యనారాయణ గౌడ్ పరామర్శించారు. సాయన్న తల్లి భోజవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వీరికి మనోధైర్యాన్ని కల్పించి ,సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట దిలావర్ పూర్ జె డ్ పి టి సి మాజీ సభ్యుడు ఫణిందర్రావు,భారాస నాయకులు రమణ గౌడ్, దినేష్ , జీ. రాజన్న ,పోశెట్టి తదితరులున్నారు.

## బష్వేశ్వర ఆలయంలో అన్నదాతకు సన్మానం

**- సన్మానించిన వి డి సి సభ్యులు**

**సారంగాపూర్ మార్చి 9 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని యకర్పల్లి గ్రామంలో గల బసవేశ్వర ఆలయంలో శుక్రవారం శివరాత్రి సందర్భంగా శివపార్వతుల కళ్యాణ జాగరణ శనివారం ఉదయం మధస్తు లక్ష్మీ – నరేందర్ దంపతులు అన్న పూజ చేసి అన్నదానం జేశారు.అన్నదాత లక్ష్మి – నరేందర్ లను ఆలయ నిర్వాహకులు శాలువా తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిద్గు రాజేశ్వర్ రెడ్డి, వెంకట్,నవీన్ గంగాధర్,మదేవ్,లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు పనులు పనులు ప్రారంభం

**సారంగాపూర్ మార్చ్ 9 సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని నాగపూర్ తాండాలో శనివారం నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆదేశనుసారం సీసీ రోడ్డు పనులను 5 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా బిజెపి నాయకులు ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో అంతర్గత రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం సీసీ రోడ్డు మంజూరు చేసిందని తెలిపారు. పనులు సకాలంలో నాణ్యతతో చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని వారు అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తోందని చెప్పారు. ఈ మేరకు నిధులు మంజూరు చేస్తూ రోడ్డు, డ్రెయినేజీల నిర్మాణం చేపడుతోందని తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షుడు కరిపె విలాస్, గోపాల్పేట గంగారెడ్డి, సాముల వీరయ్య, తిరుమల చారితదితరులు పాల్గొన్నారు.

## అడెల్లి ఆలయాన్ని దర్శించుకున్న నిజామాబాద్ మేయర్.నీతు కిరణ్

**సారంగాపూర్ మార్చ్ 9 సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని ప్రద్దిగాంచిన అడెల్లి శ్రీ మహా పోచమ్మ ఆలయాన్ని శనివారం నిజామాబాద్ పట్టణ మేయర్ నీతు కిరణ్ దర్శించుకున్నారు ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరం ఆలయ సీనియర్ అసిస్టెంట్ రమణారావు శాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# నేడే గురుకుల సైనిక్ స్కూల్ అడ్మిషన్ టెస్ట్

- ఆదిలాబాద్ రీజియన్‌లో 3 పరీక్షాకేంద్రాలు ఏర్పాటు.
- ఆదిలాబాద్ సిఓఈ,ఆసిఫాబాద్,బెల్లంపల్లి సిఓఈ లలో పరీక్షకు హాజరు కానున్న 852 మంది విద్యార్థులు.
- ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఆర్సీఓ కొప్పుల స్వరూపరాణి.

**బెల్లంపల్లి టౌన్, మార్చి 9, సూర్య మేజర్ న్యూస్,**

తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సిఓఈ బెల్లంపల్లి లో సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష ఆదివారం నిర్వహిస్తున్నట్లు సిఓఈ ప్రిన్సిపాల్ ఐనాల సైదులు తెలిపారు.ఉదయం 10గంటలనుండి 1గంటవరకు నిర్వహించే ఈ ప్రవేశ పరీక్షకు విద్యార్థులు గంటముందే పరీక్షాకేంద్రానికి చేరుకోవాలని సూచించారు.విద్యార్థులు సంక్షేమ గురుకులాల వెబ్ సైట్ నుండి డౌన్లోడ్ చేసుకున్న హల్ టికెట్,ప్యాడు,బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింత్ పెన్ వెంట తీసుకొని రావాలన్నారు.ఎండలను దృష్టిలో పెట్టుకొని కుండల్లో చల్లని నీరు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆద్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా రుక్మాపూర్ లో నడుస్తున్న సైనిక్ స్కూల్ మరియు కళాశాలలో వచ్చేవిద్యాసంవత్సరానికిగాను 6వ తరగతి మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకోసం ఈ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సైనిక్ స్కూల్ అడ్మిషన్ టెస్ట్ ఆదిలాబాద్ రీజియన్ లో మంచిర్యాల జిల్లాకు సంబంధించి బెల్లంపల్లి బాలుర సిఓఈ లోను ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించి ఆదిలాబాద్ సిఓఈ గర్ల్స్ లోను,కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలకు సంబందించి ఆసిఫాబాద్ సాంఘిక సంక్షేమ బాలుర గురుకులంలో పరీక్షాకేంద్రాలను ఏర్పాటుచేశారని తెలిపారు.పరీక్షా కేంద్రాల వారీగా విద్యార్థుల వివరాలు ఆదిలాబాద్ సిఓఈ గర్ల్స్ 6వ తరగతి-116 మంది ఇంటర్మీడియట్ - 116 మంది ఆసిఫాబాద్ బాయ్స్ 6వ తరగతి- 96 మంది ఇంటర్మీడియట్ - 62 మంది బెల్లంపల్లి సిఓఈ బాయ్స్ 6వ తరగతి- 229 మంది ఇంటర్మీడియట్ -233 మంది 441మంది 6వ తరగతికి 411 ఇంటర్మీడియట్‌కు మొత్తం 852 మంది పరీక్షకు హాజరవుతున్నారు.ప్రవేశ పరీక్షకు సంబందించిన ఏర్పాట్లు,పరీక్షాకేంద్రాల్లో సౌకర్యాల కల్పనను ఆర్సీఓ కొప్పుల స్వరూపరాణి పర్యవేక్షణలో జరుగుతున్నట్లు ప్రిన్సిపాల్ సైదులు తెలిపారు.ఇప్పటికే సంబందిత పరీక్షాకేంద్రాల దగ్గరగల పోలీస్ స్టేషన్స్‌కు ప్రశ్నాపత్రాలు రూట్ ఆఫీసర్ దశరథరాం అందజేశారు.



# రైతులు బ్యాంకు, పోస్ట్ బ్యాంక్ ఖాతాలను ఆధార్ కార్డుతో అనుసంధానించాలి

## - జిల్లా మార్కెటింగ్ అధికారి గజానంద్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 9 మార్చ్ సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని సి సి ఐ కు పత్తి విక్రయించిన రైతులు తమ బ్యాంక్, ఇండియా పోస్ట్ బ్యాంక్ ఖాతాలకు ఆధార్ కార్డును అనుసంధానించాలని జిల్లా మార్కెటింగ్ అధికారి గజానంద్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు తమ బ్యాంకు ఖాతా ఆధార్ తో అనుసంధానం కానీ పక్షంలో పత్తి అమ్మిన డబ్బులు జమ కావని, ఇప్పటికే పత్తి అమ్మిన డబ్బులు జమ కానీ రైతులు తక్షణమే ఇండియా పోస్ట్ బ్యాంక్ అయితే తమ పాన్ కార్డు, ఆధార్ కార్డు తీసుకుని సమీపంలోని పోస్ట్ ఆఫీస్ నందు సంప్రదించి తమ ఖాతాను సేవింగ్ ఖాతాగా మార్చుకొని క్రెడిట్ లిమిట్ పెంచుకొని, సేవింగ్ ఖాతా అనుసంధానం అయినట్టు, క్రెడిట్ లిమిట్ పెరిగినట్లుగా నిర్ధారించుకొని పోస్ట్ మాస్టర్ తో ధ్రువీకరించి, నకలు ప్రతిని సంబంధిత వ్యవసాయ మార్కెట్ కమిటీలో అందజేయాలని తెలిపారు. బ్యాంకు ఖాతా యాక్టివ్‌గా లేనట్లయితే యాక్టివ్ చేసుకొనుటకు / తమ పేరిట గల ఇతర బ్యాంకు ఖాతాను ఆధార్ తో అనుసంధానం చేసుకొనుటకు సంబంధిత బ్యాంకు కు వెళ్లి ఈ - కె. వై. సి. చేసినట్లయితే అట్టి ఖాతాలో పత్తి కొనుగోలు చెల్లింపులు జమ చేయడం జరుగుతుందని, అనుసంధానం అయినట్లు నిర్ధారణ ప్రతిని వ్యవసాయ మార్కెట్ కమిటీలో అందజేయాలని తెలిపారు. రైతులు తమ ఖాతా ఆధార్ తో అనుసంధాన వివరాలు తెలుసుకునేందుకు https://dbtb-harat.gov.in, https://myaadhaar.uidai.gov.in లో సంప్రదించవచ్చని, ఇతర వివరాలకు కార్యాలయ పని వేళలలో ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ- 7330733437, 8688886142, కాగజ్ నగర్ మార్కెట్ కమిటీ - 7330733462 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

# అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చేయూత

**మంచిర్యాల రూరల్ , మార్చి 9, సూర్య మేజర్ న్యూస్.**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని తిలక్ నగర్‌లోని మూడవ వార్డు నందు అమృత హస్తం వెల్ఫేర్ సొసైటీ దివ్యాంగుల ,వయోవృద్ధుల అన్నదాన నిలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు నెల్లి భవాని మరియు అమ్మ ఫౌండేషన్ సభ్యులు పాల్గొని మహిళలను ఘనంగా సత్కరించారు.ఆ తర్వాత వారికి బహుమతులను అందజేయడం జరిగింది.మహిళలు అన్ని రంగాలలో రాణించాలని సభ్యులకు సూచించారు.అనంతరం దివ్యాంగులకు,వయోవృద్ధులకు అన్నదానం స్వీట్లు,పండ్లు పంపిణీ చేశారు.




# కొండాపూర్ యాపలో చలివేం ద్రన్ని ప్రారంభించిన కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్



**కాసిపేట మార్చి 9 సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలం కొండాపూర్ యాపలో ఎంబడి కిషన్ వారి తల్లి తండ్రులు కీశే ఎంబడి మల్లయ్య, శంకరవ్వ చలివేంధ్రాన్ని ముఖ్య అతిధులుగా హాజరై చలివేంధ్రాన్ని ప్రారంభించారు. అనంతరం రత్నం ప్రదీప్ మాట్లాడుతూ ఈ లాంటి ప్రజా సేవ కార్యక్రమాలు ఈ వేసవి కాలంలో ప్రజల దహన్ని తీరుస్తున్నందుకు ఎంబడి కిషన్‌కి ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పుత్తూరు సత్తయ్య, అప్పని శ్రీనివాస్ ,అప్పల శేఖర్ ,మల్లేష్ ధర్మయ్య, రాజు, మహంకాళి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నవారు.

# ఘనంగా అమ్మవారి బోనాల పండుగ

**కడెం,మార్చి 9, సూర్య మేజర్ న్యూస్:**



కడెం మండలంలోని లింగపూర్ గ్రామములో శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం బద్ధి పోచమ్మ బోనాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు డబ్బు చప్పుల్ల మధ్య బోనాలతో ఆలయం వరకి వచ్చి బోనాలు సమర్పించి అమ్మవారికి పూజలు చేశారు. ఆలయనికి పలువురు మండల నాయకులు వచ్చి పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు లింగాపూర్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు 15 వేళ రూపాయలను విరాళంగా అందించారు. వచ్చిన భక్తులు కూడా ఆలయ అభివృద్ధికి తమ వంతు కానుకలు సమర్పించి, ఆ రాజరాజేశ్వర స్వామి ఆశిస్సులను పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ పుజరి, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, యువకులు, మహిళ లు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి సందర్బంగా ఆలయాల్లో మహా అన్నదానం

**నిర్మల్ మార్చి9, సూర్య మేజర్ న్యూస్**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉపవాసం ఉండే భక్తుల సౌకర్యార్థం నిర్మల్ పట్టణంలోని పలు ఆలయాల్లో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని వెంకటాపూర్ కాలనీ మహాదేవపురం మందిరం, నగేశ్వర్ వాడ శివాలయం, వెంకటాద్రి పేట కాలనీలోని ఓంకారేశ్వరాలయంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను చేశారు.



# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**ముధోల్,09మార్చ్,సూర్య, మేజర్ న్యూస్**

ముధోల్ నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ఆధ్వర్యంలో శనివారం కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణి చేశారు. మండలంలోని ఆయా గ్రామాల వారీగా మొత్తం 82 చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి నిరుపేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. మహిళల అభివృద్ధికి కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాష్ట్రాలకు తోడుగా నిలుస్తోందని గుర్తుచేశారు. బీజేపీ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ విట్టల్, ఆర్ఐ నారాయణ, రెవిన్యూ సిబ్బంది, ఎంపీపీ అయేషా అఫ్రోజ్ ఖాన్,ఎంపీటీసీ దేవోజీ భూమేష్,బీజేపీ మండల అధ్యక్షులు కోరి పోతన్న, బాసర జడ్పీటీసీ సంప్లి రమేష్, సీనియర్ నాయకులు



మోహన్ రెడ్డి,మండల ఇంచార్జి తాటివార్ రమేష్,బీజేపీ కిసాన్ అధ్యక్షులు ముత్యం రెడ్డి,నాయకులు రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సిఐ, ఎస్ఐ, మున్సిపల్ కమిషనర్ లను సన్మానించిన సిపిఐ నేతలు

**మందమర్రి టౌన్, మార్చి 9, సూర్య మేజర్ న్యూస్.**

ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా మందమర్రి పట్టణంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సిఐ కే శశిధర్ రెడ్డి, ఎస్ఐ శివనీతి రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు లను సిపిఐ,







ఏఐటీయూసి నేతలు మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించి, మొక్కను బహుకరించారు. శనివారం సిఐ, ఎస్సై ఇరువురిని పట్టణ పోలీస్ స్టేషన్లో, పట్టణ పురపాలక సంఘం కార్యాలయంలో నూతన మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులు భీమనాధుని సుదర్శన్, మిట్టపల్లి శ్రీనివాస్, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సిపిఐ పట్టణ కార్యదర్శి కామెర దుర్గరాజ్, సహాయ కార్యదర్శి బండారి రాజేశం, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆంథోని దినేష్, జెట్టి మల్లయ్య, సుదర్శన్ రెడ్డి, సుంకర శ్రీనివాస్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో భక్తుల రద్దీ

## ..భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులు
## ...ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే



**ముధోల్,మార్చ్9,సూర్య మేజర్ న్యూస్**

మండలకేంద్రమైన ముధోల్లో మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని శ్రీ పశుపతినాథ్ ఆలయంలో శనివారం భక్తులు రద్దీ న్ నెలకొంది. శివరాత్రి వేడుకలను పురస్కరించుకొని రెండు రోజులు పాటు జరిగిన జాతర ఉత్సవాలు ముగిశాయి. శ్రీ పశు పతినాథునికి అర్చకులు శాస్త్రోక్తంగా అన్న పూజ నిర్వహించారు. గ్రామాలు హర హర శంభో శంకర అనే నామస్మరణతో మార్మోగిపోయాయి. భక్తులు నియమనిష్ఠలతో ఉపవాస దీక్షలను చేపట్టారు. ముధోల్ శాసనసభ్యులు రామారావు పటేల్ శ్రీ పశు పతినాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు పెద్ద ఎత్తున గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నప్రసాద స్వీకారానికి దాదాపు పదివేల మంది వరకు భక్తులు వచ్చినట్లు తెలిపారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా విస్తృతంగా ఏర్పాటు చేశారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో వివిధ రకాల వస్తువులు, తినుబండారాల దుకాణాలు పెద్ద ఎత్తున వెలిశాయి. మహిళలు వివిధ రకాల వస్తువులు కొనుగోలు చేశారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. జాతర ఉత్సవాలను పురస్కరించుకొని భక్తుల సందడి నెలకొంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముధోల్ ఎస్సైలు సాయికిరణ్, మోహన్ రావు ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు.

# గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**కుబీర్,మార్చ్ 09,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండలంలోని మాలేగాం గ్రామంలో 3.5 లక్షల ఉపాధిహామీ పథకం నిధులతో సిసి రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రారంభించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజి సర్పంచ్ సట్వాజి సంగే,సాయరెడ్డి,శ్రీనివాస్ గౌడ్, రాములు,మల్లేష్,సంజీవ్,నవీన్,తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ వేణుగోపాలకృష్ణకి సన్మానం



**నిర్మల్ మార్చి 9, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓగా ఉత్తమ సేవలందించిన డాక్టర్ వేణుగోపాలకృష్ణని మహాశివరాత్రి సందర్భంగా శనివారం బాబాపూర్ శివాలయంలో ఘనంగా సన్మానించారు. డాక్టర్ వేణుగోపాలకృష్ణ ఇప్పటికి పలు జాతీయ రాష్ట్ర స్థాయి జిల్లా ఉత్తమ వైద్యాధికారి అవార్డులు పురస్కారాలు పొందారు పేద ప్రజలకు రోగులకు పోలీస్ శాఖకు అత్యున్నత సేవలందించారు.

# కాలభైరవ ఆలయంలో మున్సిపల్ చైర్మన్ పూజలు

**నిర్మల్ మార్చి 9, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని చింతకుంట వాడ కాలనీలో గల పురాతన కాలభైరవ ఆలయంలో శివరాత్రి వేడుకలు వైభవంగా కొనసాగాయి. ఈ సందర్భంగా శనివారం ఉదయం స్వామివారికి విశేష పూజలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేవాదేవుని కృపతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు.





# గోపాల్ నగర్ శివాలయంలో శివ పారాయణం

**భైంసా,మార్చ్ 09,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని గోపాల్ నగర్ శివాలయంలో మహా శివరాత్రి పండగను పురస్కరించుకొని అయోధ్య రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు మంతెనవార్ ప్రవీణ్ కుమార్ శివ భక్తులకు,కాలనీవాసులకు శివ పారాయణం,సనాతన ధర్మ పరిరక్షణ,ఆచార వ్యవహారాల గురించి వివరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శివ భక్తులు,కాలనీవాసులు పాల్గొన్నారు.



# జిల్లా పోలీసుతీరు అభినందనీయం

**- గంజాయని తరలిస్తున్న నిందుల అరెస్టు - 3.4 కిలోల గంజాయి స్వాధీనం - దురాశ దుఃఖానికి చేటు - సిసిఎస్ సిబ్బంది,మావల పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ - గంజాయి పండించిన, రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవు - ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి**

**ఆదిలాబాదు ప్రతినిధి,మార్చి09,సూర్య మేజర్ న్యూస్**




ఆదిలాబాద్ జిల్లా నందు గంజాయి మరియు మాదకద్రవ్యాలను పూర్తిగా రూపుమాపలనే జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు వ్యవహరిస్తున్న తీరు అభినందనీయం అని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి అన్నారు. అందులో శనివారం గంజాయిని పట్టుకున్న విషయాలను వెల్లడించడానికి స్థానిక మావల పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటు చేసిన పాత్రికా సమావేశంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటలకు స్థానిక రామ్ నగర్ అగ్రికల్చర్ కళాశాల పరిసర ప్రాంతం వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా పోలీసు వారిని గమనించి పారిపోతుండగా నిందితులను పట్టుకున్నామని తెలియజేశారు. పట్టుబడ్డ నిందితులు శాంతాబాయి భర్త పేరు సకారాం, వయసు 40 సంలు,వృత్తి మహాత్మా జ్యోతి భాపూలే స్కూల్ ఇచ్చోడ యందు స్కావెంజర్, నివాసము గుర్రాలతాండ, సోనాల, బోథ్ మండలం ప్రస్తుతము రామ్ నగర్, అదిలాబాద్,వుకే సంజయ్, తండ్రి జారాం, వయసు: 45 సం.లు,వృత్తి మహాత్మా జ్యోతి భాపూలే స్కూల్ ఇచ్చోడ యందు స్కావెంజర్, గత 25 సం.ల నుండి అదిలాబాద్ పట్టణంలో నివాసం ఉంటున్నారని అన్నారు.ఇరువురు నేరస్తులు డబ్బు మీద అత్యాశ పరిస్థితుల ప్రభావం ద్వారా తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి,మహారాష్ట్ర నందు ఎక్కువ ధరకు గంజాయిని అమ్మి డబ్బులు సంపాదించాలని అత్యాశ ద్వారా ఈ వ్యవహారం నడుస్తుందని తెలియజేశారు. నిందితుల కథనం ప్రకారం శాంతాబాయి తన తమ్ముడు నార్నూర్ మండలం చోర్గావ్ గ్రామానికి సంబంధించిన కేవల్ సింగ్‌లి వద్ద గంజాయిని పండించి మహారాష్ట్రకు తరలించే క్రమంలో మావల పోలీస్ స్టేషన్ సిబ్బంది తనిఖీ చేయు సందర్భంగా పట్టుబడ్డారని తెలియజేశారు. నిందితుల వద్ద నుండి 3,4 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని మావల పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు. వీరి వద్ద నుండి రెండు మొబైల్ ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నట్టు తెలియజేశారు. గంజాయిని అంతర్ పంటగా పండించిన తమ్ముడు కేవల్ సింగ్ ఇదివరకే ఫిబ్రవరి 10వ తారీఖున నార్నూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదై ప్రస్తుతం జైలు నందు ఉన్నట్లు తెలియజేశారు. గంజాయి అక్రమంగా పండించిన, గంజాయి,మాదకద్రవ్యాలను రవాణా లాంటి చట్ట విరుద్ధమైన కార్యక్రమాలలో పాల్గొనడం నేరమని వారిపై కఠిన చర్యలు తప్పవని డిఎస్పి హెచ్చరించారు.ఎటువంటి సమాచారం అయినా జిల్లా ఉన్నతాధికారులకు కానీ, డయల్ 100 ద్వారా కానీ సమాచారాన్ని అందించాలని సూచించారు.సమాచారం అందించిన వారి వివరాలను గొప్యంగా ఉంచబడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ సిఐ చంద్రశేఖర్,రూరల్ సీఐ ఫణి ధర్, ఎస్సై విష్ణువర్ధన్, సిసిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పభుత్వ ఉద్యోగులకు,రైతుల మధ్య చిచ్చు పెట్టేలా మాజీ మంత్రి హరీష్ రావు వ్యాఖ్యలు

### -టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి

**మంచిర్యాల టౌన్,ఫిబ్రవరి 9,సూర్య మేజర్ న్యూస్:**




మాజీ మంత్రి హరీష్ రావు గురువారం ప్రభుత్వ ఉద్యోగుల జీతాల పై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా టీఎన్జీవోస్ కేంద్ర సంఘం పిలుపు మేరకు శనివారం మంచిర్యాల జిల్లా టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి ఏసీ గదులలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు ఇస్తున్నారని చేసిన అనుచిత వ్యాఖ్యలను టీఎన్జీవోస్ మంచిర్యాల జిల్లా పక్షాన ఖండిస్తున్నామని శ్రీహరి అన్నారు.గత ప్రభుత్వపు అసమర్థత వల్ల ప్రభుత్వ ఉద్యోగులు తమ జీవితాలు విషయంలో,పెండింగ్ బిల్లులు,డీఏల విషయంలో,పిఆర్సి ఏరియర్స్ విషయంలో ఎన్నో ఇబ్బందులకు గురయ్యారని ఇవన్నీ తెలిసి మాజీ మంత్రి ఈ విధంగా మాట్లాడడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపుమేరకు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి రెండు గంటల అధనపు సమయాన్ని కేటాయించి బంగారు తెలంగాణ కోసం కష్టపడితే పది సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగుల కష్టాన్ని గుర్తించకుండా ఉద్యోగుల విషయంలో అనుచితముగా మాట్లాడడం గత ప్రభుత్వ పాలకుల అహంకారపు ధోరణికి నిదర్శనమని అన్నారు.గత ప్రభుత్వంలో ప్రభుత్వ ఉద్యోగులకు గాని ఉద్యోగ సంఘాలకు గాని ఏమాత్రం విలువ లేకుండా తీసుకున్న ఎన్నో నిర్ణయాలు ప్రభుత్వ ఉద్యోగుల కు శాపంగా మారాయి అని, ఉదాహరణకు జీవో నెంబర్ 317 ఒక దుర్మార్గపు చర్య అని ఈ జీవో ద్వారా ఎన్నో కుటుంబాలు చిన్నాభిన్నమయ్యాయని గుర్తు చేశారు.ఏ ఒక్క ప్రభుత్వ ఉద్యోగి,రైతులకు గాని వారి సంక్షేమానికి అవసరమయ్యే పథకాల విషయంలో గాని వ్యతిరేకం కాదని తెలియజేశారు.ప్రస్తుత ప్రభుత్వం, ముఖ్యమంత్రి ప్రజా పాలనలో భాగంగా ప్రభుత్వ ఉద్యోగుల విషయంలో ఎన్నో మంచి నిర్ణయాలు తీసుకుంటుంటే ఇవన్నీ చూడలేక ఓర్వలేని తనముతో ప్రభుత్వానికి ఉద్యోగులకు,రైతులకు మధ్య చిచ్చుపెట్టే విధంగా గత ప్రభుత్వ పాలకులు మాట్లాడడం విడ్డూరమని అని అన్నారు.ఇప్పటికీ రాష్ట్రంలోని 50% ఉద్యోగులు సరైన వసతులు లేని కార్యాలయాలలో పనిచేస్తున్నారని ఇది గత ప్రభుత్వం చేతకానితనానికి నిదర్శనం అని మాజీ మంత్రి హరీష్ రావుకి గుర్తు చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పొన్నం మల్లయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాబురావు,కోశాధికారి సతీష్ కుమార్,ఉపాధ్యక్షులు శ్రీనివాస్,రామ్ కుమార్,తిరుపతి,జాయింట్ సెక్రెటరీ రవి కిరణ్,ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రావణ్,పట్టణ అధ్యక్షులు గోపాల్,ఉపాధ్యక్షులు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**కుబీర్,మార్చ్ 09,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండలంలోని మాలేగాం గ్రామంలో 3.5 లక్షల ఉపాధిహామీ పథకం నిధులతో సిసి రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రారంభించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజి సర్పంచ్ సట్వాజి సంగే,సాయరెడ్డి,శ్రీనివాస్ గౌడ్, రాములు,మల్లేష్,సంజీవ్,నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా ముగ్గుల పోటీ

### - విజేతలకు బహుమతులు అందజేసిన సీఐ



**మందమర్రి టౌన్, మార్చి 9, సూర్య మేజర్ న్యూస్.**

మహిళా దినోత్సవం సందర్భంగా మందమర్రి పట్టణంలోని 11వ వార్డు పోచమ్మ ఆలయం సమీపంలో ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి పాల్గొని ముగ్గుల పోటీల్లో



గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సీఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అనుకున్నది సాధించాలని అంతేకాకుండా ఎలాంటి సమస్య అయినా కూడా ఏ సమయంలోనైనా 100 ఈ సంప్రదించినట్టయితే తక్షణమే మేము చర్య తీసుకుంటాం. బస్తీ వాసులంత ఐక్యతతో ఉండాలని, ఎదైనా సమస్య ఉంటే మందమర్రి పోలీస్ స్టేషన్ కు తెలియజేసినట్లయితే సమస్యలను పరిష్కరిస్తామని సీఐ శశిధర్ రెడ్డి తెలిపారు.

## వాలీబాల్ టోర్నమెంట్ ముగింపు

**సిరికొండ మార్చి 9 సూర్య మేజర్ న్యూస్**

సిరికొండ మండలంలోని కొండాపూర్ శివారులో గల పురాతన శివాలయంలో గతం రెండు రోజుల నుండి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించిన పోటీలు శనివారం ముగిసాయి.మొదటి బహుమతి సిరికొండ మండలంలోని గోధుమల గ్రామానికి చెందిన యువకులకు 7000 వెయ్యి రూపాయలు, రెండువ బహుమతి రీమ్మ గ్రామానికి చెందిన యువకులకు 3500 రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో అశోక్, మానిక్ రావ్, నింజాగూడ, గ్రామస్తులు పాల్గొన్నారు.

